## పరీక్షా కేంద్రం పరిశీలన

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 21 : జిల్లాలో నిరుద్యోగ, యువతీ, యువకులు ఉపాధి కోర్సుల్లో వృతిశిక్షణ కేంద్రంలో శిక్షణ ఇస్తున్నారు. బ్యూటీయేషన్, ప్యాషన్‌డిజైనింగ్, జర్దోసి, కంప్యూటర్, ఏసీ మెకానిక్, మొబైల్ రిపేర్, సీసీ కెమెరా, హౌజ్ వైరింగ్ కోర్సుల్లో మూడు నెలలపాటు శిక్షణ పొందిన 11వ బ్యాచ్‌కు మంగళవారం పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సెట్విన్ వారిచే ధ్రువ పత్రాలను అందజేస్తారని, ప్రైవేటు ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 196మంది శిక్షణ తీసుకున్న అభ్యర్థులు పరీక్ష రాశారు. కార్యక్రమంలో సెట్విన్ కోఆర్డినేటర్ సత్యనారాయణరెడ్డి, పరీక్ష నిర్వాహకులు సుజన, మాధవి, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, స్కిల్ సెంటర్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, జయశ్రీ, సిబ్బంది ఉన్నారు.

## ప్రశాంతంగా కెమిస్ట్రీ పరీక్షలు

పాలమూరు, నవంబర్ 21 : పాలమూరు విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో మంగళవారం ఐదు సంవత్సరాల ఇంటిగ్రేడ్ కెమిస్ట్రీ 9వ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభయ్యాయి. ఈ పరీక్షలను పీయూ రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు తనిఖీ చేసి అన్సర్ బుక్‌లెట్‌పై సబ్జెక్టు, హల్ టికెట్, కోడ్ మొదలగు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శాంతిప్రియ, పీజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్, పరీక్షల పర్యవేక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మరక్షణ

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 21 : కరాటేతో ఆత్మరక్షణ ఉంటుందని, బాలికలు కరాటే నేర్చుకోవాలని జీహెచ్‌ఎం జగదీశ్వరచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీరోడ్డు స్కూల్‌లో మంగళవారం కరాటే శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కరాటే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కింగ్‌షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్‌జహంగీర్‌పాషఖాద్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 21 : అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగెందుకు మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్‌నగర రూరల్ మండలం తెలుగుగూడెం గ్రామానికి చెందిన బీజేపీ మాజీ మండల కోశాధికారి ఆంజనేయులు, నాయకులు శివకుమార్, శ్రీనివాసులు, హనుమంతు, కేశవులుతో సహా 50మంది, పట్టణంలోని స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది విధి వ్యాపారులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి చంద్రశేఖర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం, గంజీ వెంకన్న, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్య దినోత్సవం



చేపలను చూయిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

పాలమూరు, నవంబర్ 21 : స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మత్స్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల చేపలను ప్రదర్శించి, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్, జంతుశాస్త్ర విభాగాధిపతి శివప్రసాద్, వెంకటరమణమూర్తి, నసీం, భాను, శ్రీలత, ఆసియా బేగం, వర్ధినిప్రియా, నాగలింగం పాల్గొన్నారు.

## హత్యచేసిన వ్యక్తికి 11 ఏండ్లు కారాగార శిక్ష

మహబూబ్‌నగర్‌మెట్టుగడ్డ, నవంబర్ 21 : పెద్దమ్మను హత్యచేసిన వ్యక్తికి 11 ఏండ్లు కఠిన కారాగార శిక్షతోపాటు జరిమానా విధిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా సెక్షన్ ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి మంగళవారం తీర్పు వెల్లడించారు. జిల్లా సెక్షన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్ కథనం మేరకు కోయిలకొండ పోలీసు స్టేషన్ పరిధిలో కొత్లాబాద్ గ్రామంలో 2020 అక్టోబర్ 4న సాయంత్రం 5:30గంటలకు వడ్డె బాలకిష్టప్ప తాగిన మైకంలో భార్య లక్ష్మిని, బాలకిష్టప్ప తల్లి బాలమ్మ కొట్టడంతో బాలమ్మ సొంత అక్క హన్మమ్మ అడ్డురాగా ఆమెను బలంగా నెట్టివేయడంతో పక్కనే ఉన్న రాళ్ల కుప్పపై పడి హన్మమ్మ మృతిచెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి బాలకిష్టప్పను అదుపులోకి తీసుకొని విచారణ జరిపి చార్జ్‌షిట్ దాఖలు చేశారు. జిల్లా ప్రధాన కోర్టులో కేసు విచారణ ప్రారంభించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్దన్ పది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ హత్యకు బాలకిష్టప్ప మాత్రమేనని బలంగా సాక్షాలు చెపడంతో నిందితుడికి పది ఏండ్లు కఠిన కారాగార శిక్ష, తల్లి బలమ్మను కొట్టినందుకు మరో ఏడాది శిక్ష, వెయ్యి రూపాయాల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు నిచ్చారు.

## విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న లక్ష్మణ్‌గౌడ్

పాలమూరు, నవంబర్ 21 : మహబూబ్‌నగర్ అందుల, అనాథల, అభాగ్యుల పునరావాస శిక్షణ సేవా సంస్థ ఇట్రాడ్ అనే సంస్థ లుంబిని హైస్కూల్లో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో విద్యార్థులు పై సంస్థ సహాయార్థం సేకరించిన రూ.29,442 డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ లక్ష్మణ్‌గౌడ్, కరస్పాండెంట్ సంయుక్తరాయ్, ప్రిన్సిపాల్ శ్వేతాసింగ్, ఉపాధ్యాయులు అభినందించారు.

**AL-MADINA COLLEGE OF EDUCATION**
Salemnagar, Mahabubnagar
(Recognized by the NCTE, Affiliated to Palamoor University)
Cont: 9440296963, 9440415676, 9440646786

**B.Ed (2023) SPOT ADMISSION NOTIFICATION**

The Ed-CET 2023, qualified Candidates are informed to attend the Spot Admission counseling with Original Certificates and fee at 11 A.M. on 29-11-2023 at this college. The following vacant seats are available in B.Ed course. The allotted candidates (by the Ed-CET Convener) who have not reported so far, are advised to report the college immediately if they are interested in B.Ed course on or before 29-11-2023 failing which, they can't claim for the admission. The said seats will be filled up by institution by spot admissions.

**Note: The candidates admitted under spot admission will not be eligible for Fee Reimbursement TSMFC**

| Sl. No | Rank | H.T. No. | Name | Methodology | Category | Details of Allotment |
|---|---|---|---|---|---|---|
| 1 | 13522 | 2315302691 | J. CHENNAMMA | MATHEMATICS | BC - D | REG_OPEN_OU_GEN |
| 2 | 14986 | 2335107116 | YELLALIMGAPPA | SOCIAL STUDIES | BC - D | REG_OPEN_OU_GEN |
| 3 | 15866 | 2315301792 | KUMMARI SURESH | SOCIAL STUDIES | BC - B | REG_OPEN_OU_GEN |
| 4 | 19468 | 2335301897 | NISHATH FATHIMA | SOCIAL STUDIES | BC - E | REG_OPEN_OU_FEMALE |

Not Reported = 4 + left over Seats = 22, Total Vacancies = 26
- SECRETARY & CORRESPONDENT

# మంత్రికి మద్దతుగా నిలుస్తాం

- భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- విలేకరుల సమావేశంలో ఆయా సంఘాల వెల్లడి



మంత్రికి మద్దతు తెలుపుతున్న యాదవ సంఘం నాయకులు

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 21 : యాదవ సంఘం, బ్రాహ్మణ పరిషత్ సంఘం, లంబాడీ ఐక్య వేదిక సంఘం, రిటైర్డ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మరుగున పడిన కులవృత్తులను బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల సంఘాలు అభివృద్ధి చెందాయని, అన్ని కుల సంఘాలగానే హైదరాబాద్‌లో ఎంతో విలువైన భూములను కేటాయించి ఆత్మగౌరవ భవనాలు నిర్మించారని తెలిపారు. యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో కుటుంబాలను వదిలి గొర్రెల మందతో ఇతర రాష్ట్రలకు వలసలు వెళ్లి జీవనోపాధి పొందేవారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సహాకారంతో యాదవ కులస్తులు అభివృద్ధి చెందెందుకు 1.75 లక్షలతో ప్రతి యాదవ కుటుంబానికి 21 గొర్రెలను పంపిణీ చేసి యాదవ కుటంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. యాదవులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాగౌడ్‌కు అండగా ఉంటూ లక్ష మెజార్టీని అందిస్తామని తెలిపారు. బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బ్రాహ్మణుల సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బ్రాహ్మణుల ఆత్మగౌరవం నిలిపేలా హైదరాబాద్‌లో ఆరెకరాల స్థలంలో రూ.12 కోట్లతో బ్రాహ్మణ భవనం నిర్మించారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వేద పాఠశాలకు రెండున్నర ఎకరాల ప్రభుత్వం స్థలాన్ని అందజేసి నిర్మాణం చేపట్టారని, పేద బ్రాహ్మణులకు అండగా నిలిచిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. లంబాడీ ఐక్యవేదిక సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బంజారా భవనం, సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణం, గిరిజన బాలికల హాస్టల్ నిర్మాణానికి రూ.17 కోట్లుకు సంబంధించిన నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం లంబాడీ తండాల ప్రజలంతా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు. రిటైర్డ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకలు మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా నిలిచారన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం సాధించేందుకు మా సహాశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సగర (ఉప్పరి) సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సగర(ఉప్పర) సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో సగరులు మొత్తం బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేస్తామన్నారు. భవన నిర్మాణరంగ కార్మికులుగా ఉన్న సగరులను జీవో నెంబర్ 29 తెచ్చి కాంట్రాక్టులుగా చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక చొరవతో హైదరాబాద్‌లోని కోకపేట్‌లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి, రెండు కోట్ల నిధులు సైతం ఇచ్చి భుమి పూజ చేశారన్నారు. మహబూబ్‌నగర్‌కు 700 వందల కోట్లు తెచ్చి అభివృద్ధి చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్, సీఎం కేసీఆర్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతన్న యాదవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, కౌన్సిలర్లు కోట్ల నర్సింహులు, పాపరాయుడు, సత్యం యాదవ్, శ్రీనుయాదవ్, రాఘవేందర్ శర్మ, వెంకట్రామశర్మ, శ్రీకాంత్ శర్మ, రమేశ్‌నాయక్, ప్రతాప్‌నాయక్, హరిచందర్‌నాయక్, కౌన్సిలర్ మోతీలాల్, నారాయణగౌడ్, గంగాధర్, జయరాములు, సురేశ్, కిశోర్, రాజసింహుడు, రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పర శేఖర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్, సత్యం, హనుమంతు, బుడ్డన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794